


# నవభూమి

## జిల్లా అనుబంధం

29 జులై,2025 మంగళవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు

# సిద్ధం చేయండి

❑ రాష్ట్ర మంత్రులు తుమ్మల, జూపల్లి



**హైదరాబాద్ జుల్కె 28 నవభూమి స్టేట్‌బ్యూరో చీఫ్:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొబిషన్, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి.వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఏకో, టెంపుల్ టూరిజం లను అభివృద్ధి పరిచే ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కు, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ఇందుకు టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉన్నందున, తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రదేశంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, కొత్తగూడెంలో ఉన్న హరిత హోటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

## పేదలకు సన్నబియ్యం పంపిణీ

# నిర్ణయం హర్షణీయం

❑ కొత్త రేషన్ కార్డుల జారీ సాహసోపేత నిర్ణయం

❑ ఎన్నికల హామీ మేరకు అన్ని రకాల నిత్యావసరాలు అందించాలి

❑ నియోజకవర్గంలో 4500 కొత్తరేషన్ కార్డులు అందిస్తున్నాం

❑ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం జులై 28 నవభూమి ప్రతినిధి:** ఎన్నికల హామీ మేరకు తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నం బియ్యం పంపిణి పథకం అమలు చేయడాన్ని హర్షిస్తున్నామని, సన్నబియ్యం నాణ్యతను మరింత పెంచి పెదలు కడుపునిండా తిండి తినేలా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు సంబందించిన లబ్దిదారులకు వారికి మంజూరైన తెల్ల రేషన్ కార్డులకు సోమవారం వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, కొత్త రేషన్ కార్డుల జారీతో చేతులు దులుపుకుంటే సరిపోదని, తక్షణమే బియ్యం కేటాయింపు జరగాలన్నారు. ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని నిత్యావసరాల పంపిణి చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 8000మంది కుటుంబ సభ్యుల చేర్పుతో 4500 కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు అందిస్తున్నామని, ఇప్పటివరకు పాత రేషన్ కార్డుల్లో 8000 మంది చేర్పింపు జారింది తెలిపారు. కార్డుల ప్రక్రియ నిత్య ప్రక్రియలా కొనసాగేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన ప్రతి పెద్దకుంటుంబాని అందేలా చొరవతీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, చుంచుపల్లి, డిఎస్ఓ రుక్మిణి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్లు రామకృష్ణ, ప్రసాద్, శిరీష, ఎంపిడివోలు శుభాసీని, భారతి, అంకుబాబు, హన్మంతరావు,ఎస్ కె సాబీర్ పాషా, దస్రు, కుమారి హన్మంతరావు, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మిపతి, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, పొలమూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, చింతలపూడి శేఖర్, ధర్మారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యమైన గేదెల సేకరణ జరగాలి

❑ గేదెల సేకరణలో వేగం పెంచాలి:జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

❑ పొరుగు రాష్ట్రాల సంతలను అధికారులు పరిశీలించాలి

❑ ఇందిరా మహిళా డెయిరీ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్








**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 28:** ఇందిరా మహిళా డెయిరీ లో భాగంగా లబ్ధిదారులకు అందించనున్న గేదెల నాణ్యతతో ఎటువంటి రాజీ లేదని, ఖచ్చితంగా నాణ్యమైన జాతీ, పాల దిగుబడి ఇచ్చే గేదెల సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ గేదెల సేకరణ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ ఏర్పాటు, విజయవంత నిర్వహణకు పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. నాణ్యమైన గేదెల సేకరణకు పొరుగు రాష్ట్రం సంతలను అధికారులు సందర్శించి గేదెల లభ్యతను పరిశీలించి వచ్చినట్లు తెలిపారు. మొదటి విడతలో 250 గేదెల సేకరణ వెంటనే చేపట్టాలన్నారు. తుని, ఆలమూరు, తణుకు, ఉండి, కంకిపాడు లో గేదెల సేకరణకుగాను బృందాలను పంపాలన్నారు. ఒక్కో బృందంలో 25 మంది లబ్ధిదారులు, 4 గురు అధికారులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ సమీక్ష లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, ఎడ్డివోలు మంజుల, వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మధ్య మునగ నాటండి!

# లాభాలను రెట్టింపు చేసుకోండి

❑ రైతులకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య సూచనలు 4




**కొత్తగూడెం జూల్కె 28 నవభూమి ప్రతినిధి:** పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని కలెక్టర్ జితేష్ పార్టీని రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు, సలహాలు సోమవారం ఒ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారని అన్నారు. అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో మేము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగింది

# కొత్తగూడెం 1వ టౌన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు








**కొత్తగూడెం జులై 28 నవభూమి ప్రతినిధి:** మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచన మేరకు కొత్తగూడెం 1వ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో విధుల్లో భాగంగా కొత్తగూడెం బస్ స్టాండ్ లో, లాడ్జిలో వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో వుంటూ ఎవరి మీద అనుమానాలు ఉన్న, గుంపులు గుంపులుగా జనాలు వున్నా వెంటనే 100 కి ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా పిర్యాదు చేసిన వారి సమాచారం గుప్తంగా ఉంటుందని తెలిపారు.

# పందిళ్ళపల్లి కి 40 అదనపు విద్యుత్ స్తంభాలు



**చింతకాని, నవభూమి జులై 28:** పందిళ్ళపల్లి గ్రామంలో సోమవారం విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామానికి 40 విద్యుత్ స్తంభాలు మంజూరి అయ్యాయని నాగులవంచ ఏఈ ఉమామహేశ్వరి తెలియజేశారు. గ్రామంలో అదనంగా 40 విద్యుత్ స్తంభాలు వేయడం వలన విద్యుత్ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడతాయని, కొత్త విద్యుత్తు లైను అవసరం ఉన్న వారి సమస్య తీరిపోతున్నదని తెలిపారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గ్రామానికి అదనపు విద్యుత్ స్తంభాలు కేటాయించడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. విద్యుత్ శాఖ మంత్రిగా భట్టి విక్రమార్క నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను లేకుండా చేస్తున్నారని అందుకు నియోజకవర్గ ప్రజలందరూ భట్టి విక్రమార్క కృషికి ధన్యవాదాలు తెలియ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, లైన్మెన్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ లైన్మెన్ వీరన్న, హెల్పర్ జై కుమార్, కాంగ్రెస్ నాయకులు ఇను కుళ్ళ నాగసూరారెడ్డి, చల్లా భద్రారెడ్డి, దేవరపల్లి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి

■ అధికారులకు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశం





**కొత్తగూడెం జూలై 28 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సోమవారం ప్రజావాణిలో సంబంధిత అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి.**

టేకులపల్లి మండలానికి చెందిన వాంకుడోత్ అశోక్ తాను బిఎస్సి అగ్రికల్చర్ పూర్తి చేసి ఉన్నానని జిల్లాలోని ఏటీఎంఏ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) నందు ఔట్సోర్సింగ్ పరిధిలో ఒక పోస్టుని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

జూలూరుపాడు మండలం సాయిరాం తండా కు చెందిన గుగులోతు వీరు తన కుటుంబ సభ్యులతో కలిసి తాటాకు ఇంటిలో నివాసం ఉంటున్నానని తేదీ. 26/2/2025 న కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా తన ఇల్లు పూర్తిగా దగ్ధమై పిల్లల సర్టిఫికెట్స్, భూమి కాగితాలు, నగదు అన్ని దగ్గం అయ్యాయని తాము నివసించడానికి నివాసం లేక ఇబ్బంది పడుతున్నామని డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం హౌసింగ్ పీడీ అధికారికి ఎండార్స్ చేశారు.

ఇల్లందుకు చెందిన పోకల రాధ తన తల్లి పోకల కోటమ్మ, గతంలో తల్లి పేరు మీద గృహపట్టా మంజూరయ్యిందని, (పట్టా నంబర్: 211). ప్రస్తుతం తన తల్లిదండ్రులు ఇద్దరూ మరణించగా, ఒంటరిగా ఉన్న తనను వారసురాలిగా గుర్తించి, వారసత్వ చట్ట ప్రకారం తమ ఇంటికి సంబంధించి గృహ పట్టాను తన పేరపై మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, తగిన చర్యలు నిమిత్తం ఇల్లందు తహసీల్దార్‌కు ఇండాస్ చేశారు.

మణుగూరు కు చెందిన బత్తుల రాములు సర్వే నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉన్నదని దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతున్నదని తనకు వ్యవసాయమే జీవనాధారంమని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం మణుగూరు తాసిల్దారు కు ఎండార్స్ చేశారు.

జూలూరుపాడు మండలం అనంతారం గ్రామానికి చెందిన గడిగ వెంకటేశ్వర్లు తన కుమారుడు గడిగ జస్వంత్ ఎనిమిదో తరగతి చదువుటకు చుంచుపల్లి బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల సీటు ఇప్పించగలరని ఒకవేళ చుంచుపల్లి సీటు రాలేనిచో మరి ఎక్కడైనా సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్ సి ఓ కి ఎండార్స్ చేశారు.

# డ్రగ్స్ మహమ్మారిని దగ్గరకు రానివ్వకండి

■ ఇల్లెందు సిఐ తాటిపాముల సురేష్

■ ఘనంగా ప్రైవేటు స్కూల్స్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ఇల్లెందు జులై 28 నవభూమి ప్రతినిధి:** నేడు రాష్ట్ర యువతరాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారుల్లో గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలని, నేటి విద్యార్థి లోకం వాటిని తమ దగ్గరకు రానీయకుండా జాగ్రత్త వహించాలని ఇల్లెందు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సిఐ తాటిపాముల సురేష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ మూడో వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సాహితీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ట్రస్మా ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ గురించి వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభానికి సిఐ సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కనిపెంచి, అమితంగా ప్రేమించే తల్లి తండ్రులను బాధ పెట్టే పనులను విద్యార్థులు చేయవద్దని చెప్పారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా పెద్ద నేరం అవుతుందని అన్నారు. చెడుకు దూరంగా ఉండాలని, చెడు చూడొద్దు, చెడు మాట్లాడొద్దు, చెడు వినవద్దని జాతిపిత మహాత్మాగాంధీ అన్న మాటలను తూచా తప్పకుండా పాటించాలని విద్యార్థులను కోరారు. మంచి అంశాన్ని తీసుకుని వ్యాస రచన పోటీలను నిర్వహించిన ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను ఈ సందర్భంగా సిఐ సురేష్ అభినందించారు. మంచి కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తమ విలువైన సమయాన్ని కెటాయించి విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చిన సిఐ సురేష్ ను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్, ట్రస్మా రాష్ట్ర నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జవహర్ హైస్కూల్ కరస్పాండెంట్ వెంకటస్వామి, ముకుందాపురం విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, మాంటిస్సోరి హైస్కూల్ చైర్మన్ డాక్టర్ సుధాకర్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్స్ యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, మాస్టర్ మైండ్స్ హైస్కూల్ కరస్పాండెంట్ సర్వేశ్వరరావు, కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాం చందర్, ప్రియదర్శిని హైస్కూల్ కరస్పాండెంట్ వి. మహేందర్, ఎం ఆర్ జి హైస్కూల్ కరస్పాండెంట్ ఒంగూరి శ్రీను, స్వాతి స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.









## సిపిఐ జిల్లా కమిటీలో ఇల్లెందు నుండి 9 మంది: వివరాలు వెల్లడించిన పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్





**ఇల్లెందు టౌన్ జులై 28 నవభూమి ప్రతినిధి:** ఈనెల 26, 27 తేదీల్లో అశ్వరావుపేటలో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలో ఇల్లందు మండలం, పట్టణం నుండి ముగ్గురు కార్యవర్గ సభ్యులు, ఆరుగురు కౌన్సిల్ సభ్యులు ఎన్నికయ్యారని సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్ తెలియజేశారు. కార్యవర్గ సభ్యులుగా కే సారయ్య, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బాస శ్రీనివాస్, నజీర్ అహ్మద్, బొబ్బిశెట్టి సత్యనారాయణ, మహిళ విభాగం నుండి కమటం చంద్రకళ, యువజన విభాగం నుండి యు హరీష్, న్యాయవాద విభాగం నుండి సుంకర బోయిన సత్యనారాయణ ఎన్నికైనారని కార్యదర్శి బాస శ్రీనివాస్ తెలియజేశారు

## గోపిశెట్టిని పరామర్శించిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి




**తల్లాడ, నవభూమి, జూలై 28:** తల్లాడ ,కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపిశెట్టివెంకటేశ్వర్లు ఈటీవీల బైపాస్ సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకొని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు ఉదయం 10 గంటలకు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ను స్వగహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అవుట్రీచ్ అవార్డు సాధించిన శ్రీవిద్యను సన్మానించిన, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై, 28:** మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్మెట్ డివిజన్ కు చెందిన శ్రీవిద్య బడే వినోద్ అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ శనిసినాటీ ఒహియో ప్రఖ్యాత డార్విన్ టి. టర్నర్ స్కాలర్ షిప్,మరియు అంతర్జాతీయ అవుట్రిచ్ అవార్డును సాధించినందుకు శ్రీవిద్యను మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సత్కరించారు. శ్రీవిద్య తన 16 సంవత్సరాల చిన్న వయసులో అమెరికా లాంటి దేశంతో పోటీపడి అవార్డు సాధించడం మొట్టమొదటి దళిత విద్యార్థి కావడం అది మన మల్కాజ్గిరివాస్తవ్యులుకావడంవిశేషమనిఎమ్మెల్యేరాజశేఖర్‌రెడ్డి అభినందించారు

## తల్లాడ మండలం అన్నారుగూడెం
## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు





**తల్లాడ, నవభూమి, జూలై 28:** తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులను బోధించిన మండల ఉపాధ్యాయుడు తాళ్లూరి శ్రీనివాసరావు నీ సత్కరించిన సమావేశంలో మండల విద్యాధికారి ఎన్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ అద్భుతమైన మోటివేషన్ క్లాస్ అని మన ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఈ మోటివేషన్ క్లాసు చాలా అవసరమని పిల్లలను ఆకట్టుకునే విధంగా ఉందని మా మనసును గెలిచిన మోటివేషన్ క్లాస్ అని వివరిస్తూ పిల్లలందరూ ఈ మోటివేషన్ క్లాస్ ని జాగ్రత్తగా తమ జీవితంలో అమలు చేసి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటి క్లాసును మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ మోటివేషన్ లేచి క్లాస్ ఇప్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గిరిజారాణి, శారదా దేవి, సనత్ కుమార్, మురళీకృష్ణ, స్వరాజ్యలక్ష్మి, లాల్ సయ్యద్, రామకృష్ణ స్వామి, విద్యాంధర గోపాల్ రావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామ ర్శించిన మల్లి బాబు యాదవ్

■ పలిమెల రామ్మూర్తి చిత్రపటానికి నివాళులు



**కామేపల్లి,నవభూమి,జూలై 28 :** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన పలిమెల రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి దశదిన కర్మ కార్యక్రమంలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రామ్మూర్తి చిత్రపటా నికి సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలియజేసి,వారి కుటుంబాన్ని ఓదార్చి నేను న్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు,రేషన్ కార్డు తప్పనిసరిగా

ఇవ్వడం జరుగుతుందని,ఇ లాంటి పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదని,గ్రామంలో అవి మంజూరు కాని వారు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకురావా లని,అర్హులని భావిస్తే తప్ప కుండా వారికి మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక లలో గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుం టుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, గుండ్ల ఏసోబు,సూతగాని అబ్రహం, భూక్యా నాగేంద్ర బాబు,పాటిబండ్ల ప్రసాదు, పలిమెల రవి, పలిమెల వెంకయ్య,బాధవత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా,ఎరువులను సకాలంలో రైతులకు అందించాలి

■ అధికారులకు న్యూడెమోక్రసీ మండల కమిటీ వినతి

■ ప్రైవేటు దళారులను నియంత్రించాలి సొసైటీల ద్వారా రైతులకు ఎరువులు అందించాలి

■ గ్రామాలలో విష జ్వరాలు రాకుండా చర్యలు చేపట్టాలి

■ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్

**తిరుమలాయపాలెం నవభూమి జూలై 28-** తిరుమలయపాలెం మండల కేంద్రంలో ప్రజావాణిలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కమిటీ బృందం ఈరోజు అధికారులను కలవడం జరిగింది. మండలంలో వర్షాకాలం మొదలై పంటలకు సాగు చేసుకుంటున్న సమయంలో ఎరువుల దొరకక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వమే నేరుగా యూరియా ఇతర ఎరువులను సొసైటీల ద్వారా రైతాంగానికి అందించాలని ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రైవేటు దళారులు ఎక్కువై అధిక రేట్లకు యూరియాను అమ్మకం చేస్తున్నారని వారిని తక్షణమే నియంత్రించి రైతులకు సరిపడా ఎరువుల బస్తాలు అందించాలని వారు కోరినారు. గ్రామాలలో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున మండలంలో ప్రతి గ్రామంలో ఫాగింగ్,బ్లీచింగ్, హెల్త్ క్యాంపులు నిర్వహించి విష జ్వరాలు రాకుండా అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మండలంలో చెరువులపై అలుగులను నిర్మించాలని గతంలో కోరినాము మరియు రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థకు ఇబ్బందులు కలుగుతున్న కూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని తక్షణమే రోడ్ల మరమ్మతులు చేపట్టి అలుగులపై బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్స్ తోని కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణిలో న్యూడెమోక్రసీ పార్టీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, పోలిపొంగు నాగయ్య, పేరు వెంకటేశ్వర్లు, పెంటయ్య, షబ్బీర్ ,మల్సూర్, రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు



## పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కోర్సా రామకృష్ణ ఎన్నిక



**ములకలపల్లి జూలై 28 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మొగరాల గుప్ప గ్రామానికి చెందిన కోర్సా రామకృష్ణ.జూలై 27న హైదరాబాద్ మార్క్స్ భవన్ లో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రగతిశీల యువజన సంఘంలో గ్రామస్థాయి నుండి మండల, డివిజన్ కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది.

## నేడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఏవో తారాదేవి



**కామేపల్లి, నవభూమి, జూలై 28 :** కామేపల్లి మండల పరిధి లోని కామేపల్లి,కొమ్మినేపల్లి, పాత లింగాల రైతు వేదికలలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు.రైతులకు వాతావర ణ ఆధారిత సూచనలు ఈ కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు తెలియజేస్తారని తెలిపారు. రైతులు పాల్గొని అవగాహనను పెంపొందించు కోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

## పత్తి మధ్య మునగ నాటండి!



**(1 వ పేజీ తరువాయి)** అలాగే, పత్తితో పాటు మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుంది. అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు. ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరి, ఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే దశకు చేరుతుంది. ఇదే సమయాన్ని ఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చు. ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు. ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలుచేస్తుంది. ఇది మనకు ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతి అని తెలిపారు. మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం మరియు ఉపాధి రెండింటినీ సాధించవచ్చు. ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ.2 రేటు వచ్చినా దాదాపుగా రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ.10 వరకు రేటు దొరుకుతుంది. మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవు. ఇప్పటికే మన జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.19,000 వరకు లాభం పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు. డ్రోన్ స్ప్రే వాడటం ద్వారా మందుల పిచికారీ, యూరియా స్ప్రే లాంటి పనులు సులభంగా చేయవచ్చు. యూరియా బస్తాల కోసం పోటీ చేయాల్సిన అవసరం లేకుండా నానో యూరియా వాడితే మొక్కలకు నేరుగా అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే బోర్ వెల్ పక్కన ఒక కుంట ఫామ్ పౌండ్ తవ్వించుకోవడం ద్వారా మంచి భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవటంతో పాటు భవిష్యత్ తరాలకు నీరు అందించవచ్చు. ఈ ఫామ్ పౌండ్ ను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చన్నారు. వరిగడ్డి ని వాడుకుంటూ పుట్టగొడుగు సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు . చేపల పెంపకం కోసం ఎకరాలు ఎకరాలు తవ్వవలసిన అవసరం లేకుండా ఒకే కుంటలో తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేపట్టి పది రెట్ల ఆదాయం పొందే అవకాశాలున్నాయి. మొక్కజొన్న పండించే రైతులు నీటి సౌకర్యం ఉంటే ఆయిల్ ఫామ్ సాగు చెప్పు చేపట్టాలని దానితో అత్యధిక లాభాలు పొందటంతో పాటుగా ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను అందిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. వెదురు సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలి అని కలెక్టర్ సూచించారు. ఒక ఎకరాలో సుమారు 160 మొక్కలు నాటి మూడు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. మధ్యలో అంతరపంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. దీనిలో అంతర్ పంటగా అదనంగా చెట్లు నాటితే మేతకు కూడా ఉపయుక్తంగా ఉంటాయి అన్నారు. మన జిల్లాలో దాదాపు 2.5 లక్షల మేకలు ఉన్న నేపథ్యంలో మేత అవసరాన్ని తీర్చేందుకు ఇది చక్కటి పరిష్కారం. మేక పాల ఉత్పత్తి ఆధారంగా లెక్కిస్తే ఉన్నదాంట్లో పది శాతం మేక పావు లీటర్ పాలను ఇచ్చిన కూడా ఈ రంగం నుండి సంవత్సరానికి రూ.10-12 కోట్లు వరకు ఆదాయం పొందడం సాధ్యం అవుతుందన్నారు. పట్టు సెరికల్చర్ పై ఆదివాసీ రైతులు దృష్టి పెట్టాలి. ఇందులో 90 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం పొందగలిగే ఈ రంగాన్ని ప్రారంభించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు వేయాలి అన్నారు. త్వరలోనే మేము ఈ అన్ని అవకాశాలపై ప్రత్యేకంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నాము. అప్లికేషన్లు, సమాచారం, మరియు ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తాము కలెక్టర్ తెలిపారు. రైతులందరూ సెప్టెంబర్ నాటికి మునగ సాగు, వెదురు సాగు, చేపల పెంపకం, పుట్టగొడుగులు, సెరికల్చర్ వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించి, అనుసరించాలి. ఇది రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఉపాధిని పెంచే మార్గం కూడా అవుతుంది. మన గ్రామాల్లో అభివృద్ధి దిశగా తీసుకునే కీలక అడుగు ఇదే అవుతుంది కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి, బండారు నరసింహారావు





**ఎర్రుపాలెం, నవభూమి, జులై 28:** మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయ్యాలనే ఉద్దేశంతో వికలాంగులకు ఇందిరా మహిళా శక్తి,తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ జమలా పురం శ్రీ వెంకటేశ్వర గ్రామ సమైక్య గ్రూప్ ద్వారా జమలపురం గ్రామానికి చెందిన అజ్మీర కావేరి కి మంజూరైన జిరాక్స్ మరియు ఇంటర్ నెట్ షాప్(స్త్రీ రాక్స్) సెంటర్ ను తాసిల్దార్ మన్నే ఉషా శారద,ఎంపీడీవో బి సురేంద్రనాయక్,ఏపీఎం హరి నారాయణ, బండారు నరసింహారావు లు సోమ వారం ప్రారంభించారు.అనంతరం బండారు నరసింహారావుమాట్లాడుతూ తెలంగాణ లో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఇందిరా డైరీ,ఆర్టీసీ బస్సులు,పెట్రోల్ బంకులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇలా అనేక రకాల వ్యాపారాలలో వారికి అవకాశం కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకుంటు న్నారని తెలిపారు.మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని అందులో భాగంగానేఎంపీడీవో కార్యాలయ ఆవరణ లో స్త్రీ టీ,స్త్రీ రాక్స్ వంటి చిరువ్యాపారా లను మహిళలకు అప్పగించారని తెలి పారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీ మోహన్,ఎంపీ ఈవో శ్రీలక్ష్మి,భాగం వేణు, బ్యాంకు మేనేజర్లు వినోద్ కుమార్, బి.యన్.రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,గుడేటిబాబురావు, కంచర్ల వెంకట నర్సయ్య,షేక్ ఇస్మాయిల్, కడియంశ్రీనివాసరావు,అనుమోలువెంకట కృష్ణారావు,మల్లెల లక్ష్మణరావు,దేవర కొండ రాజీవ్ గాంధీ,దేవరకొండ శ్రీను, గుర్రాల పుల్లారెడ్డి,మొగిలి అప్పారావు, మహిళా సమైక్య సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన సింగరేణి సీఎండి





**కొత్తగూడెం జులై 28 నవభూమి ప్రతినిధి:** పర్యావరణహితుడు హరిత ప్రేమికుడు గ్రీన్ మ్యాన్ ఆఫ్ ఇండియా హరితవనాల సృష్టికర్త వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, బంగ్లాహౌస్ నూతనంగా నిర్మించిన ఎంఏ టైప్ గృహ సముదాయ ప్రాంగణంలో సోమవారం వివిధ రకాల పండ్ల మొక్కలను(సీతా ఫలం, వాటర్ ఆపిల్, నేరేడు, సపోటా, రామ సీతాఫలం) 204 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, వన మహోత్సవంలో భాగంగా సింగరేణిలో పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రతీ అడుగు పచ్చదనం అనే నినాదంతో సమీప గ్రామాలలో, మైన్లు డిపార్ట్మెంట్లలో అలాగే ఓబి డంప్ లలో మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యం పాటిస్తున్నామన్నారు. సమాజంలోని ప్రతీ ఒక్కరికీ ఈ మొక్కలను నాటే కార్యక్రమంలో భాగస్వాములను చేయడం వలన పర్యావరణంపై అవగాహన పెరిగి భావి తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చున్నారు. మొదటి నుండి కూడా సంస్థ పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ చూపి మొక్కలు నాటడం వల్ల అడవులను పెంచే కార్యక్రమంలో సింగరేణి సంస్థ కృషి మరువలేనిది అన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటి 15,231 హెక్టార్ల ప్రాంతంలో 5.47 కోట్ల మొక్కలు నాటడం అలాగే సమీప గ్రామస్తులకు 2.29 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది అని తెలిపారు. ఈ సంవత్సరం సింగరేణి సంస్థ 675 హెక్టార్లలో 40 లక్షల మొక్కలను పెంచాలనే లక్ష్యంతో సింగరేణి వ్యాప్తంగా గనులలో, ఓబి డంప్ లలో మొక్కలను నాటుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఒక్కరే కొత్తగూడెం ఇల్లందు బంగ్లాస్ లో నూతనంగా నిర్మించిన ఎంఏ టైప్ నివాస గృహ సముదాయ ప్రాంగణం ప్రాంగణం లో 204 నాటారు. ఈ రోజు నాటిన మొక్కలతో 19775 కలిపి మొత్తం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ సింగరేణి వ్యాప్తముగా మొత్తం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ ( ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పి పి) కే.వెంకటేశ్వర్లు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(ఎన్విరాన్మెంట్) బి.సైదులు, జిఎం(ఎస్టేట్స్) ఎన్.రాధా కృష్ణ, జిఎం(క్వాలిటి) ఏ.రవి కుమార్, జిఎం(స్టోర్స్) పి.ఎలిషా, జిఎం(ఎక్స్ప్లోరేషన్) బి.శ్రీనివాస రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజేఎం మురళీధర్, అధికారులు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోడుపై హక్కు కల్పించి కేసు ఎత్తివేయాలి

## గ్రీవెన్స్‌లో ప్రజాసంఘాల వినతి పత్రం




**కొత్తగూడెం జులై 28 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లుఅదనపు కలెక్టర్ లు శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు కారేపల్లి మండలం మాణిక్యారరావెఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడుదారులకు హక్కులు కల్పించటంతో పాటు వారిపై ఫారెస్టు అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని గ్రీవెన్స్‌లో అధికారులను కోరారు. సోమవారం సింగరేణి మండల కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డే వ్యవసాయకార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడుదారులు వినతిపత్రం అందజేశారు. ప్లాంటేషన్ వేయటానికి తమ పోడును ప్రత్యామ్నాయం చూపుతామని తీసుకున్నారని మూడేండ్లు వేచిచూచిన ప్రత్యామ్నాయంగా పోడు ఇవ్వలేదని వినతిలో తెలిపారు. తమ పోడు తామే సాగు చేసుకుంటుండగా సాగుదారులు, ప్రజాసంఘాల నాయకులపై ఫారెస్టు అధికారులు పిర్యాదు చేయగా దానిపై ఎలాంటి విచారణ చేయకుండా కేసు నమోదు చేసినట్లు వినతిలో తెలిపారు. పోడుదారులు పెట్టిన కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పోడు సాగే జీవనాధారంగా జీవిస్తున్న పోడుదారులకు న్యాయం చేయాలనికోరారు. డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన వారిలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, తలారి దేవప్రకాశ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, పోడుదారులు కరపటి అరుణ, సీహెచ్.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు సబ్ కలెక్టర్‌గా అజయ్ యాదవ్ బాధ్యతలు, స్వాగతం పలికిన ఆర్డీవో రాజేందర్





**కల్లూరు, నవభూమి, జూలై 28:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు రెవిన్యూ డివిజన్ కేంద్రాలకు, సబ్ కలెక్టర్ హెూదాను కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులలో పేర్కొంది. దీనిలో భాగంగా కల్లూరు రెవిన్యూ డివిజన్ కు 2023 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అజయ్ యాదవ్‌కు పోస్టింగ్ ఇవ్వగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎల్ రాజేందర్ గౌడ్ అజయ్ యాదవ్ కు పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు కల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారిగా విధులు నిర్వర్తించిన రాజేందర్ కు బదిలీ అయింది. బాధ్యతలు స్వీకరించిన అజయ్ యాదవ్ ను పలువురు ప్రముఖులు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న కల్లూరు, ఏన్కూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వెంసూరు మండలాల ప్రజలు కల్లూరుకు సబ్ కలెక్టర్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఫీజులు చెల్లించకపోతే సచివాలయం ముట్టడిస్తాం

- రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్లు నిర్వహిస్తాం
- డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్
- వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన








**పాల్వంచ జులై 28 నవభూమి ప్రతినిది:** భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పెండింగ్ లో ఉన్న 8,600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్, డైట్ బిల్లులు విడుదల చేయాలని, పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని చలో కలెక్టరేట్ నిర్వహించారు. తొలుత కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి నూతన కలెక్టరేట్ కార్యాలయం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8,600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలో మూతపడుతున్నాయని, యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని అన్నారు. 5 నెలల కాలంలో పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని, రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రి నియమించాలన్నారు. రాష్ట్ర యూనివర్సిటీలలో, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన పథక పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. గురుకులాల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలను ఆపాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి వీరభద్రం, కేళోత్ సాయికుమార్, మాలోత్ శాంత్ కుమార్, గుగులోత్ సూర్య ప్రకాష్, భూక్య శ్రీకాంత్, సిహెచ్ రామచరణ్, గుగులోత్ శివ వర్మ, దేవేందర్, వీరేష్, దినేష్, దిలీప్, జవహార్, రమేష్ పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కూనంనేని భేటీ

- సంస్థ సిఎండి, డైరెక్టర్ పాతో నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ
- బస్టాండ్ నిర్మాణం, సిఎస్ఆర్ నిధులు, షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి సహకరించండి
- ప్రతిపాదనలపై సానుకూల స్పందన లభించిందన్న ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం జులై 28 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ఉన్నతాధికారులతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం సంస్థ ప్రధానకార్యాలయం, కొత్తగూడెంలో భేటీ అయ్యారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్. ఎన్. బలరాం, డైరెక్టర్ (పా) గౌతం పొట్రు తో కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై సుదీర్ఘంగా చెర్చించారు. సింగరేణి సంస్థ నిర్వహణలో కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్ త్వరితగతిన అభివృద్ధి చేయాలని కోరారు. సిఎస్ఆర్ నిధులు పెద్దమొత్తంలో కేటాయించి నియోజకవర్గ పరిధిలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కార్పించాలని, జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం బస్టాండ్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రధాన సింగరేణి వైద్యశాలను కార్పొరేట్ స్థాయి వైద్యశాలగా అభివృద్ధి చేయాలనీ, వైద్యుల కొరతను నివారించడంతోపాటు నిపుణులైన వైద్యులను నియమించాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారు నివసించే క్వార్టర్లలో సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు లీజులో ఉన్న స్థలాలను కేటాయించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అందేలా చెర్యలు తీసుకోవాలని, నిబంధనప్రకారం వారికి సౌకర్యాలు కల్పించేందుకు తగిన ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సంస్థ ఉన్నతాధికారులతో చర్చలు జరిపామని ప్రధానంగా సిఎస్ఆర్ నిధులు, నూతన బస్టాండు నిర్మాణం, కూరగాయల మార్కెట్ సమీపంలోని సంస్థ కాంప్లెక్ నిర్మాణం, సంస్థ కార్మికుల సంక్షేయం, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చేర్చించామని, అధికారులు సానుకూలంగా స్పందించారని కూనంనేని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, రమణమూర్తి తదితరులున్నారు.

## జిల్లా వైద్యాధికారుల సమావేశం



**కొత్తగూడెం జులై 28 నవభూమి ప్రతినిధి:** డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కోఆర్డినేటర్ (డిసిహెచ్ఎస్) డాక్టర్ రవిబాబు, అలాగే ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సిహెచ్సిలు) మరియు ఆప్తాల్మిక్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్. జయలక్ష్మి కంటిశుక్లం ఉన్న రోగులను గుర్తించి శస్త్రచికిత్స కోసం సిద్ధం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అన్ని ఆప్తాల్మిక్ అధికారులను స్క్రీనింగ్ శిబిరాలను చురుకుగా నిర్వహించాలని మరియు కంటిశుక్లం రోగులను సకాలంలో గుర్తించేలా చూడాలని ఆమె ఆదేశించారు. జిల్లా లక్ష్యం 12,219 అని, దీనిని సాధించడానికి సంబంధిత విభాగాలన్నీ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ రాంప్రసాద్, నేత్ర వైద్యులు సంతోష్ కూడా పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి ఎంజెపి, బిసి వెల్ఫేర్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మెడికల్ క్యాంపు





**అన్నపురెడ్డిపల్లి జులై 28 నవభూమి:** ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో డాక్టర్ ప్రియాంక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కళాశాల వంటశాలను పరిశీలించి వంట సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని తెలియజేశారు. పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులకు వ్యక్తి గత శుభ్రత పాటించాలని ఆరోగ్య విద్య బోధించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక కళాశాల ప్రిన్సిపాల్, ఎస్ కె బురాన్ హెల్త్ సూపర్వైజర్, ప్రకాశరావు హెల్త్ అసిస్టెంట్, కోటేశ్వరరావు ఆరోగ్య కార్యకర్త, దుర్గా భవాని, ఆశా కార్యకర్త నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రజలను ఆదుకున్న పాల్వంచ నారాయణ సేవా సమితి

### ■ నిత్యావసర వస్తువులు, దుస్తులు, వంటసామాగ్రి పంపిణి

**పాల్వంచ జులై 28 నవభూమి ప్రతినిది:** ఎలాంటి సదుపాయాలు లేని ఒక గ్రామంలో ఉంటూ, అనేక కష్ట, నష్టాలతో జీవనం సాగిస్తున్న వలస ఆదివాసి ప్రజలను పాల్వంచకు చెందిన నారాయణ సేవా సమితి, వారి జీవన స్థితిగతులను తెలుసుకొని, ఆయా కుటుంబాలను అక్కున చేర్చుకొని, వారికి కావలిసిన నిత్యావసర వస్తువులతో పాటు, దుస్తులు, వంట సామాగ్రి అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ సేవా సమితి భాద్యులు మాట్లాడుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ పరిధి లోని ధర్మాజీ గూడెం గ్రామం అనే అడవి ప్రాంతంలో ఛత్తిస్గడ్ నుండి సుమారు 60 కుటుంబాలు వలస వచ్చి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వారు వలస వచ్చి సుమారు 20సంవత్సరాలు అవుతున్నప్పటికి తమ గ్రామానికి ఎలాంటి రోడ్డు సౌకర్యం లేదని, కాలిబాటనే నడుస్తున్నామని, కరెంట్, మంచినీటి సాకర్యలు, పిల్లలు చదువుకోటానికి బడి లేకపోవడంతో నా నా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. కరెంట్ లేక అంధకారంలోనే జీవనం సాగిసున్నామని, గతంలో కొన్ని సంవత్సరాలు పేటచెరువు పరిసర అడవిప్రాంతంలో ఉంటున్న క్రమంలో పాముకరిచి ఒకరు చనిపోయిన సంఘటనలు ఉన్నాయనివారు వాపోయి నట్లు తెలిపారు. చాలా దుర్భరమైన జీవితం గడుపుతున్నామని వారు అన్నారు. ఆ గ్రామానికి చెందిన సిద్దు అనే యువకుడు పాల్వంచ లో ఉన్న నారాయణ సేవా సమితి వారికి కలిసి ఆ ఊరి బాధలు వివరించటం జరిగిందన్నారు. మానవతా దృక్పకదంతో వెంటనే స్పందించిన పాల్వంచ కు చెందిన నారాయణ సేవ సమితి సభ్యులు 60 కుటుంబాలకు సరిపోను చిన్నవాళ్ళకి, పెద్దవాళ్ళకి అందరికీ దుస్తులు పంపిణి, ఒక్కొక్క కుటుంబానికి 5 కిలోల బియ్యం, మంచి నూనె ప్యాకెట్, ఉల్లిపాయలు, పసుపు, కారం, ఉప్పు తో పాటు వంటకి కావలసిన వంట పాత్రలు పంపిణి చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వార్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల పై అశ్వారావుపేట ఎమ్మెల్యే ద్రుష్టి సారించి, వారి సమస్యలను తెలుసుకొని వారికీ అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ధర్మాజీగూడెం గ్రామంలో సుమారు 25మండి బడి ఈడు పిల్లలు వున్నారని, ఇక్కడి పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే ఎక్కడో అడవిలో సరైన రహదారి లేని మార్గంలో మూడు కిలోమీటర్లు మేర వెళ్లి రావాల్సివాస్తుందని, వెళ్లి వచ్చే క్రమంలో పాములు, తెల్లు కుట్టి ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున ఇదే గ్రామంలో ప్రాథమిక పాఠశాలను నిర్మించాలని ఆదివాసీ ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ఆదివాసీ గ్రామాలను సందర్శించి, కనీస మౌలిక వసతులు కల్పించి, ఆర్థిక భరోసా కల్పించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నారాయణ సేవ సమితి అధ్యక్షులు మాలే రాజేష్, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, నారాయణ సేవా సమితి సభ్యులు, వసుంధర రామ, కొప్పరపు నగేష్, గుండా రజనీకాంత్, బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్, కేశ శ్రీనివాస్, పాల్గొన్నారు.









## కారేపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**కారేపల్లి, నవభూమి , జూలై 28:** కారేపల్లిలోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల ప్రాంగణమంతా కలియ తిరిగి పరిసరాలను పరిశీలించారు. స్కూల్ ఆవరణంలో చెత్తాచెదారం, అపరిశుభ్రత నెలకొనడంపై ప్రధానోపాధ్యాయుడి ప్రశ్నించారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లు, పుస్తకాలు, విద్యార్థుల యూనిఫామ్, క్రీడా సామాగ్రి నిల్వ ఉంచే గదులను పరిశీలించి ఆసంతఅప్తి వ్యక్తం చేశారు. తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ప్రతిభను పరీక్షించి సంతఅప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి రుచి, నాణ్యత పై అడిగి తెలుసుకున్నారు.

లియూరియాకు కొరత లేదు యూరియా కొరత లేదని రైతులు అత్రుతపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సొసైటీ కార్యాలయంలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. యూరియా నిల్వను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. యూరియాపై రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియా అందుబాటులో ఉంచటం జరుగుతుందని రైతులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. యూరియాపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఏవో బట్టు అశోక్కుమార్ను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని సోసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావు కు సూచించారు.

లిఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. కారేపల్లి పీహెచ్సీని తనిఖీ చేసిన ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడారు. గ్రామాల్లో అందిస్తున్న సేవలను అడిగితెలుసుకున్నారు. సీజన్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఎంఈవో జయరాజు, ఎస్సై బైరు గోపి, వైద్యాదికారి సురేష్, ఏవో బట్టు అశోక్కుమార్, ఆర్ఐ నర్సింహరావు, ఏఈ నరేందర్ తదితరులు పాల్గన్నారు.

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సన్మానించిన బీసీ ఐక్యవేదిక



**రుద్రంపూర్ జులై 28 నవభూమి:** స్థానిక ఎన్నికల్లో బీసి లకు అండగా నిలవాల్సిన భాద్యత అందరిపై ఉందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లోని వారి స్వగృహంలో కలసిన బీసీ ఐక్యవేదిక బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నియమితులవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నాగా సీతారాములును శాలువాతో సత్కరించి, పూల బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్ధుల గెలుపుకు అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య, బీసీ జిల్లా అధ్యక్షులు పిఏ ప్రసాద్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కౌడగాని శ్రీనివాస్ యాదవ్, బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి, కొత్తగూడెం పట్టణ సెక్రటరీ మహంకాళి బిక్షపతి పాల్గొన్నారు.

## బూతు వారీగా గ్రామ పంచాయతీ ఓటరు జాబితా తయారు చేయండి

**జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి నాగలక్ష్మి**





**పాల్వంచ జులై 28 నవభూమి ప్రతినిధి:** అసెంబ్లీ ఓటర్ జాబితా నుండి బూత్ వారీగా గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా తయారు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి నాగలక్ష్మి సూచించారు. సోమవారం ఎంపీడీవో విజయభాస్కర రెడ్డితో కలిసి కేశవాపురం, బసవతారక కాలనీ గ్రామపంచాయతీ లలో తయారుచేసిన ఓటర్ జాబితాను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఓటరు జాబితాను జాగ్రత్తగా ఎటువంటి తప్పులు లేకుండా తయారు చేయాలని తెలిపారు. అనంతరం నర్సరీ లను పరిశీలించి మొక్కలను వారం రోజులలో నాటాలని, చిన్న మొక్కలు టాల్ ప్లాంట్ కన్వెన్షన్ కు ఉంచుకోవాలని సూచించారు. కమ్యూనిటీ ప్లాంటేషన్, కమ్యూనిటీ సోక్ పిట్ పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, కార్యదర్శులు కృష్ణవేణి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మీ కష్టార్జితం ఎక్కడికి పోదు...
# మీ శ్రమకు తగిన ఫలితం ఉంటుంది

- డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- పేద విద్యార్ధుల భవిష్యత్‌తో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ఖమ్మం, నవభూమి జూలై 28 :** గురుకుల విద్యాలయాల్లో ఏసీటీ (అసిస్టెంట్ కేర్ టేకర్) గా నియమించబడి, తక్కువ వేతనంతో ఎక్కువ కష్టపడి పేద విద్యార్ధుల ఆరోగ్యం, ఉత్తమ ఫలితాలకు కారకులైన మీ మీ కష్టార్జితం ఎక్కడికి పోదు రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ గురుకుల సెక్రటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా గురుకుల విద్యాలయాల్లో ఏసిటీలుగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 280 మందిని ఎటువంటి నోటీసు లేకుండా నిర్ధాక్షిణ్యంగా తొలగించి మా కుటుంబాలను రోడ్డు మీద పడేశారని, నాడు పూర్వ విద్యార్ధులుగా, విద్యావంతులుగా మమ్ములను గుర్తించి ఉపాధి చూపి, పేద విద్యార్ధుల ఉన్నతికి పాటుపడే విధంగా అవకాశం కల్పించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సోమవారం హైదరాబాద్ లో ఏసిటీ ల రాష్ట్ర కమిటీ బృందం కలిసి తమ గోడును వెల్లబోసుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తానని, కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా పేద విద్యార్ధుల జీవితాలతో ఆటలాడుకుంటుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను విస్మరించారని, ఉత్తమ ఫలితాలతో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గురుకుల విద్యాలయాలను భ్రష్టు పట్టించేందుకు విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, కొంతమంది ఔట్సోర్సింగ్ సిబ్బంది, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 ఏండ్లుగా పనిచేస్తున్న 280 మంది ఎసిటీలను నిర్ధాక్షిణ్యంగా తొలగించి వారి కుటుంబాలను రోడ్డున పడేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాలయాలను మెరుగుపరచకుండా, పేద విద్యార్ధులు చదువుకునేందుకు నిధులు కేటాయించకుండా కమిషన్ల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ పేర్లను వాడుకోవడం దుర్మార్గమన్నారు. పేద విద్యార్థుల చదువుకు, విద్యాలయాల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి జీతాలు ఇవ్వలేమంటూ తొలగిస్తున్నారని, అభివృద్ధి పేరుతో రోడ్లు, శంకుస్థాపనలకు వందల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారినే మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఏసిటీ ల కష్టార్జితానికి తగ్గట్టుగా రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు 100శాతం సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఏసిటీల కష్టాన్ని కనీసం గుర్తించగలిగితే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎసిటీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 'అసిస్టెంట్ కేర్ టేకర్' రాష్ట్ర అధ్యక్షులు పరణాందుల జయేందర్, ఉపాధ్యక్షులు బి కర్ణాకర్, కోశాధికారి బోటుక రాజు, నాయకులు రజిని, గిరిజ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు







**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 28:** ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను అదనపు కలెక్టర్ లు స్వీకరించారు. బోనకల్ మండల కేంద్రానికి చెందిన జే. శైలు ఇందిరమ్మ ఇళ్లు తమకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం తమ గ్రామంలో 10 వేల జనాభా నివసిస్తున్నారని, గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్ సమకూర్చాలని, 15 లక్షల రూపాయలు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా లైబ్రెరియన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం ఖమ్మం వయా ముదిగొండ వల్లబి, జగ్గయ్యపేట వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్టీసీ ఖమ్మం ఆర్.ఎం. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎర్రుపాలెం మండలానికి చెందిన జి. అరుణ తనకు ఆరోగ్యం బాగా లేదని, తాము పూరి గుడిసెలో ఉంటున్నామని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ, ఎర్రుపాలెంకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. కే. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.